# R.C. Reddy IAS Study Circle

## APPSC GROUP-2 SERVICES
## MAINS TEST SERIES - 2026
## TEST -13_HISTORY- 2

---

### KEY & EXPLANATION (English/Telugu)

1. Ans: C

కాకతీయులగ్రామపాలన : అయగార్లుపరిపాలనలో చివరి భాగం గ్రామం. కాకతీయుల కాలంలో పూర్వపు గ్రామసభపరిపాలన పోయింది. దాని స్థానంలో అయ్యగార్ల వ్యవస్థ ఏర్పడింది. వారు(1)కరణం (2) రెడ్డి లేక పెదనపు (3) తలారి (4) పురోహితుడు (5) కమ్మరి (6) కుమ్మరి (7)చాకలి (8) మంగలి (9) కంసాలి (10) వడ్రంగి (11) శెట్టి (12) చర్మకారుడు.వీరిలో మొదటి ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు. చివరి తొమ్మిది మంది గ్రామసేవకులు. అయ్యగార్లకు జీతభత్యాలు లేవు. వారికి మాన్యాలు ఇవ్వబడ్డాయి. మాన్యాలే కాక గ్రామ ప్రజలు, రైతులు వారికి మేరలు ఇచ్చేవారు. మేరల ద్వారా, మాన్యాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అనుభవిస్తూ వారు తమ ఉద్యోగాలు నిర్వహించేవారు.అయ్యగార్లు ప్రభుత్వానికి గ్రామ ప్రజలకు మధ్య వారధిగా ఉండేవారు

1. Ans: C

Kakatiya Village Administration: The village was the final tier of administration under the Ayyagar system. During the Kakatiya period, the earlier village assembly administration ceased to exist, and the Ayyagar system was established in its place. They included: (1) Karanam, (2) Reddy or Pedanapu, (3) Talari, (4) Purohitu (Priest), (5) Kammari (Blacksmith), (6) Kummari (Potter), (7) Chakali (Washerman), (8) Mangali (Barber), (9) Kamsali (Goldsmith), (10) Vadrangi (Carpenter), (11) Shetty (Merchant), and (12) Charmakaru (Cobbler). Among them, the first three were government employees, while the remaining nine were village servants. The Ayyagars did not receive salaries or allowances; instead, they were granted Manyams (tax-free land grants). Apart from Manyams, the villagers and farmers provided them with Meras (a share of the harvest). They performed their duties while enjoying the income derived from these Meras and Manyams. The Ayyagars acted as a bridge between the government and the villagers.

2. Ans: B

2. Ans: B

3. సరైన సమాధానం: A. విన్నకోట పెద్దన

వివరణ: అప్పన్న మంత్రి - చారుచర్య అను వైద్య గ్రంథం రచించెను

విన్నకోట పెద్దన తెలుగు అలంకారశాస్త్ర సంప్రదాయంలో ప్రముఖ పండితుడు.

ఆయన రచించిన "కావ్యాలంకార చూడామణి" తెలుగు భాషలోని ప్రసిద్ధ అలంకారశాస్త్ర గ్రంథాలలో ఒకటి.

ఈ గ్రంథంలో అలంకారాలు, రసాలు, గుణాలు, దోషాలు, కవిత్వ లక్షణాలు వంటి అంశాలను విశదీకరించారు.

3. Correct Answer: A. Hearing
Description: Appanna Mantri - wrote a medical treatise called Charucharya
Winnakota Peddana is a prominent scholar in the Telugu decorative arts tradition.
"Kavyalankara Chudamani" authored by him is one of the well-known texts on rhetoric in Telugu language.
In this book, aspects such as ornaments, rasas, gunas, doshas and poetic qualities are elaborated.

4. Ans: B

4. Ans: B

5. Ans: C
నన్నె చోడుడు, మల్లికార్జునుడు, సోమనాథుల త్రయాన్ని శివకవిత్రయం (శైవ కవుల త్రయం) అని పిలుస్తారు.
మల్లికార్జునుడు బసవేశ్వరునిచే ప్రభావితుడయ్యాడు. ఆంధ్ర ప్రాంతంలో బసవేశ్వరుని ప్రశంసించిన మొట్టమొదటి తెలుగు కవి ఇతనే అనిపిస్తుంది. వేద సంప్రదాయాలు, వీరశైవం అంశాలను మిళితం చేసిన 'ఆరాధ్య శాఖ' ఆవిర్భావానికి ఇతను దోహదపడ్డాడు. ఆంధ్ర ప్రాంతంలో మధ్యయుగ కాలంలో పండితారాధ్య శైవ శాఖల స్థాపకులలో మల్లికార్జునుడు, శ్రీపతి పండితుడు, మంచెన పండితుడు (శివలెంక అని కూడా పిలుస్తారు) ప్రముఖులు. వీరశైవ కవి పాల్కురికి సోమనాథుడు 'పండితారాధ్యచరిత్రము' రచించాడు, ఇందులో మల్లికార్జునుని జీవిత చరిత్ర ఉంది

5. Ans: C
The trio of Nanne Choda, Mallikarjuna, and Somanatha is known as the Siva Kavitrayam (Trio of Shaiva Poets).
Mallikarjuna was influenced by Basaveshwara. He appears to be the first Telugu poet in the Andhra region to praise Basaveshwara. He contributed to the emergence of the 'Aradhya sect,' which blended Vedic traditions with elements of Veerashaivism. Mallikarjuna, Sripati Pandita, and Manchena Pandita (also known as Shivalenka) were prominent figures among the founders of the Panditaradhya Shaiva sects in the Andhra region during the medieval period. The Veerashaiva poet Palkuriki Somanatha authored Panditaradhya Charitramu, which contains the biography of Mallikarjuna.

R.C.REDDY IAS STUDY CIRCLE

6. Ans: D
రేచర్ల రుద్రుడు పాలంపేటలో రామప్ప దేవాలయాన్ని నిర్మించాడు. ఇది అతి సుందరమైన దేవాలయం. ఈ దేవాలయంలో 72 యక్ష శిల్పాలు, 12 నాగిని మదనిక శిల్పాలను చెక్కించాడు. కాకతీయ శిల్పకళకు ఇది మచ్చుతునక. ఈ దేవాలయంలో అనేక విశేషాలు ఉన్నాయి. అక్కడ ఉన్న నంది మనం ఎటు నుంచి చూసినా మనలనే చూసినట్లు ఉంటుంది. దేవాలయ గోపురపు ఇటుకలు తేలికైనవి. నీటిలో వేస్తే తేలుతాయి. ఈ దేవాలయ గోడల మీద రామాయణ, మహాభారత చిత్రాలు అద్భుతంగా చెక్కించారు. రామప్ప అనే కర్ణాటక శిల్పిని రప్పించి ఈ దేవాలయాన్ని నిర్మించాడు. అందువలన దానికి రామప్ప దేవాలయం అని పేరు వచ్చింది

6. Ans: D

Recharla Rudra built the Ramappa Temple at Palampet. It is a magnificent temple. He commissioned the carving of 72 Yaksha sculptures and 12 Nagini-Madanika sculptures within the temple. It is a prime example of Kakatiya architectural art. The temple possesses many unique features. The Nandi statue there appears to be looking directly at the viewer from any angle. The bricks of the temple tower are lightweight; they float when placed in water. Scenes from the Ramayana and Mahabharata are exquisitely carved on the temple

walls. The temple was constructed by bringing in a sculptor named Ramappa from Karnataka; hence, it came to be known as the Ramappa Temple.

7. Ans: D
Explanation : నాట్యంలో ముఖ కవలికలకు చామకాంబ కు ప్రత్యేక గుర్తింపు కలదు. సంగీతంలో తుంబురుడు అంతటి ప్రసిద్ధి చెందిన వానిగా మల్లప్ప (అత్తిలి మాన్యం గ్రహీత అయిన చల్లవ్వ తండ్రి) కీర్తించబడ్డాడు.

7. Ans: D
Explanation: Chamakamba is known for its facial expressions in dance. Mallappa (father of Challavva, a recipient of Atthili Manyam) is hailed as the most famous person in music by Tumburu.

8. Ans: B

వివరణ: గణపతిదేవుడు వ్యవసాయాభివృద్ధికి చెరువుల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపాడు. దీనికి కారణం గా "తటాకాల నిర్మాణం తద్వారా నీటిపారుదల అభివృద్ధి ద్వారా వ్యవసాయ రంగ బలోపేతానికి కాకతీయులు కృషి చేసారు" ఈ వాక్యాన్ని చెప్పలేము.

8. Ans: B

Explanation: Ganapatideva paid special attention to the construction of tanks for agricultural development. However, the Statement "The Kakatiyas strove to strengthen the agricultural sector through the construction of tanks and the consequent development of irrigation" cannot be cited as the specific reason for this.

9. Ans . A
Explanation : చిరుగంట, చేగంట, రుంజ, ముఖవీణ, వంకిణి, సన్నాయి జోళ్ళు ల ప్రస్తావన పల్నాటి వీర చరిత్రలో కలదు.

9. Ans. A
Explanation : Chiruganta, Cheganta, Runja, Mukhaveena, Vankini, Sannai Jollu are mentioned in the heroic history of Palnati.

10. Ans **:** A

**గణపతిదేవుడు** మోటుపల్లి రేవులో అభయ శాసనం జారీ చేయడం వాణిజ్య అభివృద్ధికి కీలకంగా మారింది.వ్యాపారులకు రక్షణ కల్పించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని ఆకర్షించాడు.

10. Ans: A

The issuance of the Abhaya Sasanum at the Motupalli port by Ganapatideva became crucial for the development of trade. He attracted international trade by providing protection to merchants.

11. Ans:A

11. Ans: A

**12. Ans:**D
కాకతీయుల కాలంలో సంస్కృతం రాజభాషగా కొనసాగింది.శాసనాలు ప్రధానంగా సంస్కృతంలోనే రాయబడటం గమనించవచ్చును .

12. Ans: D

Sanskrit continued as the official language during the Kakatiya period. It can be observed that inscriptions were primarily written in Sanskrit.

13. Ans: A
రెడ్డి రాజ్య వంశవృక్షం 1. ప్రోలయ వేమారెడ్డి - క్రీ.శ.1325 - క్రీ.శ.1353 2. అనపోతారెడ్డి - క్రీ.శ.1353 - క్రీ.శ.1364 3. అనవేమారెడ్డి - క్రీ.శ.1364 - క్రీ.శ.1386 4. కుమారగిరిరెడ్డి - క్రీ.శ.1386- క్రీ.శ.1402 5. పెదకోమటి వేమారెడ్డి - క్రీ.శ.1402 - క్రీ.శ.1420 6. రాచవేమారెడ్డి - క్రీ.శ.1420 - క్రీ.శ.1424 రాజమహేంద్రవర రెడ్డిరాజ్యం క్రీ.శ. 1395-1448 కుమారగిరిరెడ్డి రాజమహేంద్రవర రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు

13. Ans: A

Reddy dynasty lineage: 1. Prolaya Vema Reddy - 1325–1353 AD; 2. Anapotha Reddy - 1353–1364 AD; 3. Anavema Reddy - 1364–1386 AD; 4. Kumaragiri Reddy - 1386–1402 AD; 5. Pedakomati Vema Reddy - 1402–1420 AD; 6. Rachavema Reddy - 1420–1424 AD. Rajamahendravara Reddy Kingdom (1395–1448 AD): Kumaragiri Reddy established the Rajamahendravara kingdom.

14. Ans: A

వివరణ: తిక్కన, నెల్లూరును పాలించే మనుమ సిద్ధి ఆస్థాన కవి.

14. Ans: A

Explanation: Tikkana was the court poet of Manuma Siddhi, who ruled Nellore.

15. Ans: A
(!)ప్రోలయ వేమా రెడ్డి – అద్దంకి కేంద్రంగా పాలించెను.

(2 ) అనపోతారెడ్డి పద్మనాయకులతో, బహుమనీ సుల్తానుల దండయాత్రలతో సతమతమగుచుండగా దానిని ఆసరాగా తీసుకుని విజయనగర ప్రభువు మొదటి బుక్కరాయలు క్రీ.శ. 1364లో రెడ్డి రాజ్యంపై దండెత్తి శ్రీశైలం మార్కాపురాలను ఆక్రమించి వినుకొండ వరకు పురోగమించాడు. విజయనగర దండయాత్రతో తన రాజధాని అద్దంకి దుర్గం రాజ్యరక్షణకు పనికిరాదని అదే సంవత్సరంలో అనపోతారెడ్డి తన రాజధానిని కొండవీటికి మార్చాడు.

15. Ans: A

(1) Prolaya Vema Reddy – Ruled with Addanki as his capital.

(2) While Anapota Reddy was grappling with the Padmanayakas and invasions by the Bahmani Sultans, the Vijayanagara ruler Bukkaraya I seized the opportunity to invade the Reddy kingdom in 1364 CE; he occupied Srisailam and Markapuram and advanced as far as Vinukonda. Realizing that the Addanki fort was inadequate for the kingdom's defense in the wake of the Vijayanagara invasion, Anapota Reddy shifted his capital to Kondavedu that same year.

16. D

వివరణ: అయ్య వంశం కు చెందిన పినచోడుడు కుమారుడు జాయప సేనాని.

అంబదేవుని తిరుగుబాటుఆమె చివరి కాలంలో రాయలసీమ అంబదేవుడనే సామంతుడు తిరుగుబాటు చేసి స్వతంత్రం ప్రకటించాడు. అతడు దక్షిణాంధ్రలో చాలా రాజ్యాలు జయించాడని, అతని త్రిపురాంతక శాసనం ఘనంగా వర్ణిస్తున్నది. గణపతిదేవుడు రాయలసీమను జయించినప్పుడు అచటి పాలకునిగా నియమించిన గంగయ సాహిణి మేనల్లుడు అంబదేవుడు, గంగయ సాహిణికి ముగ్గురు మేనల్లుళ్లు ఉన్నారు. జన్నిగదేవుడు, మురారిదేవుడు, అంబదేవుడు. వీరు కాయస్థ కులస్తులు. మొదటి ఇద్దరు రుద్రమదేవిని విశ్వాసంతో కొలిచారు

16. D

Description: Jayapa Senani was the son of Pinachoda of Ayya clan.

Ambadeva's Rebellion In her last days, the vassal named Rayalaseema Ambadeva rebelled and declared independence. His Tripurantaka inscription proudly describes that he conquered many kingdoms in Dakshina Andhra. Gangaya Sahini's nephew Ambadeva, who was appointed as the ruler of Achati when Ganapatidev conquered Rayalaseema, Gangaya Sahini had three nephews. Jannigadeva, Muraridevа, Ambadeva. They are Kayastha caste. The first two measured Rudramadevi with faith

17. Ans:C

ఈ వంశస్తుల గోత్రం వెంచర్ల గోత్రం. వీరు రెడ్లలో పంటశాఖకు చెందినవారు.ప్రోలయ వేమారెడ్డి మాంచాల శాసనంలో స్వర్ణకర ప్రసిద్ధం లబ్దవా అను పదం ఉన్నది. కనుక దండకవెల కథనం (పసురవేది కథ)లో కొంత నిజం ఉండవచ్చని భావిస్తారు

17. Ans: C

The gotra of this dynasty is Vencharla. They belong to the Panta branch of the Reddy community. The phrase "Swarnakara Prasiddham Labdhava" appears in the Manchala inscription of Prolaya Vema Reddy; therefore, it is believed that there may be some truth to the Dandakavela narrative (the Pasuravedi story).

18. Ans:A.

పురుసార్థ సారం  - శివదేవయ్య

సమయ సారం - కొండ కుందాచర్య

18. Ans: A.

Purushartha Saram – Shivadevayya

Samaya Saram – Kondakundacharya

19. Ans:B

19. Ans: B

20. Ans: D
వివరణ: ధ్రువేశ్వర పండితుడు,రామేశ్వర పండితుడు లు తొలి కాకతీయులు కాలం లో గమనించవచ్చును.

20. Ans: D

Explanation: Druveswara Pandita and Rameswara Pandita can be observed in the early Kakatiya period.

21. Ans: D

రుద్రమదేవి గుంటూరు జిల్లాలోని మందడం గ్రామాన్ని దానం చేసి మల్కాపురం శాసనం వేయించింది. గణపతిదేవుడు ఆదేశానుసారం రుద్రమదేవి మల్కాపురం, మందడం గ్రామాలను విశ్వేశ్వర శివశంభు ఆచార్యునకు ఇచ్చి మల్కాపురం శాసనం ప్రతిష్టించింది. ఆ రోజులలో ఈ రెండు గ్రామాలూ ఒకటిగా ఉండేవి.శివశంభు ఆచార్యుడు ఆ గ్రామాలలో గోళక్కి మఠాన్ని స్థాపించి దానికి విశ్వేశ్వరశివపురి అని పేరు పెట్టాడు. అతడు అచట ఒక శైవమఠాన్ని, భోజనశాలను, ఒక విద్యాలయాన్ని, ఒక ప్రసూతి ఆసుపత్రిని నిర్మించాడు. అచట స్థాపించిన విద్యాలయంలో శైవమత సంబంధ విద్యలే కాక వేదాలు, ఆయుర్వేదం, యోగశాస్త్రం, తర్కం, గణితం, న్యాయశాస్త్రాలు కూడా బోధించే వారు

21. Ans: D
Rudramadevi donated the village of Mandadam in Guntur district and issued the Malkapuram inscription. Following the orders of Ganapatideva, Rudramadevi granted the villages of Malkapuram and Mandadam to Visweswara Sivashambhu Acharya and established the Malkapuram inscription. At that time, these two villages existed as a single unit. Sivashambhu Acharya established a Golakki Matha in these villages and named it Visweswara Shivapuri. He constructed a Shaiva monastery, a dining hall, an educational institution, and a maternity hospital there. In the educational institution established there, subjects related to Shaivism as well as the Vedas, Ayurveda, Yoga, Logic, Mathematics, and Jurisprudence were taught.

22. Ans: A

కాకతీయ రాజ్యంపై ముస్లింలు 8పర్యాయాలు దండయాత్ర చేశారని ప్రోలయ నాయకుని విలస శాసనం తెలుపుచున్నది. కాని ముస్లిం రచయితలు 5సార్లు దండయాత్ర సాగిందని రాశారు. రాజమహేంద్రవర రెడ్డి రాణి అని తల్లి కూడా తన కలువచేరు శాసనంలో ఓరుగల్లుపై జరిగిన ముస్లింల దాడిని పేర్కొన్నది.

22. Ans: A

Prolaya Nayaka's Vilasa inscription states that Muslims invaded the Kakatiya kingdom eight times; however, Muslim chroniclers recorded five invasions. Anitalli, the Reddy queen of Rajamahendravaram, also mentioned the Muslim attack on Orugallu in her Kaluvacheru inscription.

23. Ans: D

వివరణ:అయ్య వంశం కు చెందిన పినచోడుడు కుమారుడు జాయప సేనాని.ఇతను నృత్య, గీత,వాయిద్య రత్నావళి అను గ్రంథాలు రచించెను.

23. Ans: D

Explanation: Jayapa Senani was the son of Pina Chodudu of the Ayya lineage. He authored the treatises Nritya Ratnavali, Geeta Ratnavali, and Vadya Ratnavali.

24. Ans: A

పరిపాలనలో చివరి భాగం గ్రామం. కాకతీయుల కాలంలో పూర్వపు గ్రామసభపరిపాలన పోయింది. దాని స్థానంలో అయ్యగార్ల వ్యవస్థ ఏర్పడింది. వారు(1)కరణం (2) రెడ్డి లేక పెదనపు (3) తలారి (4) పురోహితుడు (5) కమ్మరి (6) కుమ్మరి (7)చాకలి (8) మంగలి (9) కంసాలి (10) వడ్రంగి (11) శెట్టి (12) చర్మకారుడు.వీరిలో మొదటి ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు. చివరి తొమ్మిది మంది గ్రామసేవకులు. అయ్యగార్లకు జీతభత్యాలు లేవు. వారికి మాన్యాలు ఇవ్వబడ్డాయి. మాన్యాలే కాక గ్రామ ప్రజలు, రైతులు వారికి మేరలు ఇచ్చేవారు. మేరల ద్వారా, మాన్యాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అనుభవిస్తూ వారు తమ ఉద్యోగాలు నిర్వహించేవారు

24. Ans: A

The village was the final unit of administration. During the Kakatiya period, the earlier system of village assembly administration ceased to exist; the Ayyagar system was established in its place. They included: (1) Karanam (2) Reddy or Pedanapu (3) Talari (4) Purohitu (5) Kammari (6) Kummari (7) Chakali (8) Mangali (9) Kamsali (10) Vadrangi (11) Shetti (12) Charmakaru (cobbler). Among them, the first three were government employees, while the last nine were village servants. The Ayyagars did not receive salaries or allowances; instead, they were granted Manyams (tax-free land grants). Apart from Manyams, the village people and farmers also provided them with Meralu (a share of the harvest). They performed their duties while enjoying the income derived from these Meralu and Manyams.

25. D
గీతా రహస్యం – బాల గంగాధర్ తిలక్

25. D

Gita Rahasya – Bal Gangadhar Tilak

26.Ans: D.

26. Ans: D.

27. Ans: A

శృంగార శాకుంతలం – పిల్లలమర్రి పినవీర బద్రుడు.ఇతను ఈ గ్రంథాన్ని చిల్లర చెన్నయ మాత్యుడుకి అంకితం చేసెను.

శ్రీనాథుడు, శృంగార నైషధం రచించెను.ఇతను ఈ గ్రంథాన్ని మామిడి సింఘన కు అంకితం ఇచ్చెను

27. Ans: A

Sringara Sakuntalam was authored by Pillalamarri Pinaveera Bhadrudu; he dedicated this work to Chillara Chennaya Amatya.

Srinatha authored Sringara Naishadham; he dedicated this work to Mamidi Singhana.

28. Ans: D.

కాకతీయుల కాలంలో, శైవంలో తీవ్రవాదశాఖ అభివృద్ధిచెంది మైలారుదేవుని పూజ వచ్చింది. మైలారుదేవుని యుద్ధదేవుడుగా శివావతారంగా పూజించారు. మైలారుదేవుని భక్తులను మైలారు భటులనేవారు. మైలారు భటులు బల్లేలతో పొడుచుకోవడం, నిప్పులలో దూక దూకటం, నాలుకమీద దబ్బణాలు గుచ్చుకోవటం మొదలైన సాహసకృత్యాలు చేసేవారు. అటువంటి సాహసకృత్యాలతో మైలారుదేవుని పూజచేస్తే మంచి జరుగుతుందని నమ్మకం. అంతేగాక ఆ కాలంలో సిడి అనే మరొక క్రూర ఆచారం ఉండేది. నడుముకు ఇనుపకొక్కెన్ని గుచ్చుకుని పెద్దగడకు వ్రేలాడేవారు. సిడిద్వారా దైవకృప కలుగుతుందని నమ్మారు. క్రీడాభిరామం వీటన్నింటినీ వర్ణించింది.

28. Ans: D.

During the Kakatiya period, a radical sect within Shaivism emerged, leading to the worship of Mailaru Deva. Mailaru Deva was worshipped as a god of war and an incarnation of Shiva. Devotees of Mailaru Deva were known as 'Mailaru Bhatus'. These devotees performed daring feats such as piercing themselves with spears, jumping into fires, and piercing their tongues with metal rods. It was believed that worshipping Mailaru Deva through such acts of valor would bring about auspicious results. Furthermore, another severe ritual known as 'Sidi' existed during that time; devotees would have an iron hook pierced into their waist and hang from a tall pole. It was believed that the 'Sidi' ritual would invoke divine grace. The literary work Kridabhiramam describes all these practices.

29. Ans:B

(1) కాటయవేమారెడ్డి కుమారగిరిరాజీయం అనే పేరుతో కాళిదాసు నాటకత్రయం అయిన అభిజ్ఞానశాకుంతలం, మాళవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం అనే గ్రంథాలకు వ్యాఖ్యానం రాశాడు.

(2) కొండవీటిరెడ్డి రాజైన కుమారగిరిరెడ్డి వసంతరాజీయం అనే నాట్య శాస్త్ర గ్రంథాన్ని సంస్కృతంలో రచించాడు

29. Ans: B
(1) Katayavema Reddy wrote a commentary titled Kumaragirirajiyam on Kalidasa's trilogy of plays: Abhijñānaśākuntalam, Mālavikāgnimitram, and Vikramorvaśīyam.
(2) Kumaragiri Reddy, the Kondaveeti Reddy king, authored a treatise on Natya Shastra in Sanskrit titled Vasantarajiyam.

30. Ans: D.

వివరణ: రుద్రమదేవి సేనాధిపతి కొలని రుద్రుడు శ్లోకవర్తికం అనే వ్యాకరణాన్ని తన పేరుతో రాజరుద్రీయం అనే పేరుతో వ్యాఖ్యానం వ్రాశాడు

30. Ans: D.
Explanation: Kolani Rudrudu, the commander-in-chief of Rudramadevi, wrote a commentary titled Rajarudriyam on the grammatical work Slokavartikam.

31. Ans : B
వీర శిరోమండపాలు - చంపుడు గుళ్ళు

31. Ans: B
Veera Shiromandapas – Champudu Gullu

32. Ans:A
ప్రతాపరుద్రుని కాలానికి చెందిన కృష్ణమాచార్యుడు సింహగిరి నరహరి వచనము అను గ్రంథం రాశాడు. అది తెలుగులో మొదటి వచన కావ్యం.

32. Ans: A
Krishnamacharya, who lived during the reign of Prataparudra, authored the work Simhagiri Narahari Vachanamu. It is the first prose literary work in Telugu.

33. Ans: D
వివరణ: కాకతీయులకాలంలో అనేక శైవ, వైష్ణవ దేవాలయాలు హనుమకొండ, ఓరుగల్లు తెలంగాణాలో నిర్మింపబడ్డవి . పచ్చల సోమేశ్వరాలయపు స్తంభాలమీద హనుమంతుడు సంజీవనీ పర్వతాన్ని తేవడం రామలక్ష్మణులు శివలింగాన్ని పూజించడంetc చెక్కబడ్డాయి.

33. Ans: D
Explanation: Many Shaivite and Vaishnavite temples were constructed in the Hanumakonda and Orugallu regions of Telangana during the Kakatiya period. Scenes such as Hanuman bringing the Sanjeevani mountain and Rama and Lakshmana worshipping a Shiva Linga are carved on the pillars of the Pachala Someswara Temple.

34. Ans: C

వివరణ:

మాచలదేవి చిత్రలేఖనంలో సంగీతంలో గొప్ప ప్రావీణురాలు. ప్రతాపరుద్రుని ఆదరణతో ఆమె గొప్ప వైభవ జీవితాన్ని అనుభవించింది. ఢిల్లీ సుల్తానా కూడా అంతట వైభోగాన్ని అనుభవించలేదని సమకాలీన రచనలు తెల్పుతున్నవి.ప్రతాపరుద్రుని భార్య పేరు లకుమాదేవి. ఆమె ఓ విష్ణుఆలయాన్ని నిర్మించింది. ప్రతాపరుద్రుడు కవి పండిత పోషకుడు. విద్యానాథుడు, అగస్త్యుడు అతని ఆస్థాన కవులు. అతని ఆస్థానం సంగీత నాట్యాలతో వైభోగంగా ఉండేది.

34. Ans: C
Explanation:

Machaladevi was highly proficient in painting and music. She enjoyed a life of great splendor under the patronage of Pratapa Rudra. Contemporary writings indicate that even the Delhi Sultan did not experience such opulence. Pratapa Rudra's wife was named Lakumadevi; she built a Vishnu temple. Pratapa Rudra was a patron of poets and scholars; Vidyanatha and Agastya were poets in his court. His court was characterized by grandeur, featuring music and dance performances.

35. Ans:C
వివరణ: ప్రతాపరుద్ర-I తొలి స్వతంత్ర కాకతి రాజుగా గుర్తించబడ్డారు.

35. Ans: C
Explanation: Prataparudra I is recognized as the first independent Kakatiya king.

36. Ans : C
వివరణ: . రుద్రదేవుడు తన విజయ సూచకంగా హనునుకొండలో వేయి స్తంభాల గుడి నిర్మించి అక్కడ శాసనం వేయించాడు. ఈ శాసనాన్ని అచితేంద్రుడు అనే లేఖకుడు రాశాడు. ఆ శాసనంలో తన విజయాలను వర్ణించాడు. ఆ దేవాలయానికి తన పేరుతో రుద్రేశ్వర ఆలయం అనే పేరు పెట్టాడు. అతని ఘన విజయాలను తెలిపే శాసనం ఇదే. రుద్రదేవుడు గొప్ప కవి. అతడు సంస్కృతంలో నీతిసారం అనే రాజనీతి గ్రంథాన్ని రాశాడు

36. Ans: C
Explanation: Rudradeva built the Thousand Pillar Temple in Hanumakonda to commemorate his victories and had an inscription installed there. This inscription was written by a scribe named Achitendra. He described his victories in that inscription and named the temple 'Rudreshvara Temple' after himself. This is the inscription that records his glorious victories. Rudradeva was a great poet; he authored a treatise on statecraft titled Nitisara in Sanskrit.

37. Ans: C
అనవోతా రెడ్డి  మోటుపల్లిలో అభయశాసనం వేయించాడు. ఈ కార్యక్రమాన్ని అతని మంత్రి పోతయ నిర్వహించాడు. అచటి వ్యాపారుల రక్షణకు ఈ శాసనం అభయం ఇచ్చింది.ఇతడు అనేక దానాలు చేశాడు. పుణ్యక్షేత్రాలలో యాత్రికులకు సత్రాలు నిర్మించాడు. బ్రాహ్మణులకు అగ్రహారాలు ఇచ్చాడు. కవులను, పండితులను పోషించాడు. వెన్నెలకంటి కవులను ఆదరించి

వారి నుండి కృతులు పొందినట్లు వెన్నెలకంటి సూరన వ్రాశాడు. కాని ఆ గ్రంథాల జాడ లేదు. అనవోతుని శాసనాలు బాలసరస్వతి అను నతడు లిఖించాడు.

37. Ans: C

Anapota Reddy issued the Abhaya-sasanam at Motupalli. His minister, Pothaya, executed this task. This edict provided a guarantee of safety to the merchants there. He made numerous charitable donations. He built rest houses (satras) for pilgrims at holy sites, granted agraharas (land grants) to Brahmins, and patronized poets and scholars. Vennelakanti Surana recorded that he patronized the Vennelakanti poets and received literary works from them; however, no trace of those works remains. Anapota's inscriptions were drafted by a person named Balasaraswati.

.

38. Ans: D

వివరణ: ప్రోలయవేమారెడ్డి క్రీ.శ.1325-1353 ఆంధ్ర స్వాతంత్ర సమరకాలంలో ప్రోలయవేమారెడ్డి కృష్ణానదికి దక్షిణ ప్రాంతంలో అనగా నేటి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ముస్లింలను పారద్రోలి క్రీ.శ. 1325లో రెడ్డి రాజ్యాన్ని స్థాపించారు. అతని రాజధానిగా అద్దంకి. ముస్లింలను ఓడించినందువలన అతడు మ్లేచ్ఛాదికుంభోద్భవ అను బిరుదు ధరించినట్లు మల్లవరం శాసనం తెల్పుచున్నది.అనితల్లి కలువచేరు శాసనం కాపయనాయకుని సేవించిన 75మంది నాయకులలో ఇతడు కూడా ఒకడని తెల్పుచున్నది

38. Ans: D

Explanation: Prolaya Vema Reddy (1325–1353 CE): During the struggle for Andhra independence, Prolaya Vema Reddy established the Reddy kingdom in 1325 CE after driving out the Muslims from the region south of the Krishna River—specifically the present-day districts of Guntur, Prakasam, and Nellore. Addanki served as his capital. The Mallavaram inscription indicates that he assumed the title 'Mlecchadikumbhodbhava' because he defeated the Muslims. Anitalli's Kaluvacheru inscription identifies him as one of the 75 chieftains who served Kapaya Nayaka.

39. Ans: A

ఎఱ్ఱాప్రగడ: శంభు దాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు అను బిరుదులు కలిగి ఉన్నారు

ఉభయ కవి మిత్రుడు – తిక్కన

39. Ans: A

Errapragada: Held the titles 'Sambhu Dasudu' and 'Prabandha Parameswarudu'.
'Ubhaya Kavi Mitrudu' – Tikkana.

40. Ans:D

40. Ans: D

41. Ans: D
జగనోబ్బ గండ – రాచ వేమా రెడ్డి

41. Ans: D
Jaganobba Ganda – Racha Vema Reddy

42. Ans: D

వివరణ:

ప్రకటన 1: వీరశైవం (లింగాయత ఉద్యమం) 12వ శతాబ్దంలో కర్ణాటకలో బసవేశ్వరునినాయకత్వంలో ఆవిర్భవించింది. ; తర్వాతి కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించి, అక్కడి సమాజం మరియు సాహిత్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపినప్పటికీ, అవి ఆంధ్రలో ఉద్భవించలేదు.

ప్రకటన 2: బ్రహ్మ నాయుడు ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు రాజ్యానికి చెందిన ప్రముఖ రాజనీతిజ్ఞుడు. సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడం మరియు వీరవైష్ణవానికి మద్దతు ఇవ్వడం ద్వారా ఆయన చిరస్మరణీయులయ్యారు; ముఖ్యంగా 'చాపకూడు' (కులభేదం లేకుండా అందరూ కలిసి భోజనం చేయడం) వంటి సంస్కరణల ద్వారా ఆయన దీనిని ముందుకు తీసుకెళ్లారు. ఆయన వీరశైవాన్ని స్థాపించలేదు. వీరశైవాన్ని బసవేశ్వరుడు (బసవన్న ) స్థాపించి, ప్రచారం చేశారు.

42. Ans: D
Statement 1:Veera Shaivism (Lingayat movement) originated in Karnataka during the 12th century under the leadership of Basaveshwara (Basavanna).Veera Vaishnavism is associated with the Sri Vaishnava tradition, which developed primarily in Tamil Nadu under the influence of Ramanujacharya.Although both movements later spread to Andhra Pradesh and significantly influenced its society and literature, they did not originate in Andhra.

Statement 2: Brahma Naidu was a renowned statesman of the Palnadu Kingdom in Andhra Pradesh. He is remembered for promoting social equality and supporting Veera Vaishnavism, particularly through reforms such as the Chapa Koodu (inter-dining irrespective of caste).He did not found Veera Shaivism. Veera Shaivism was founded and propagated by Basaveshwara (Basavanna).

43. Ans : C
పెదకోమటి వేమారెడ్డి స్వయంగా కవి. ఇతడు అనేక గ్రంథాలు వ్రాసి సర్వజ్ఞ చక్రవర్తి అను బిరుదు పొందాడు. అనేక మంది కవులను పోషించాడు. శ్రీనాథుడు ఇతని ఆస్థానకవి, విద్యాధికారి. సంస్కృత కవి వామనభట్టు, బాణుడు కూడా ఇతని ఆస్థానకవులు. ఇతని కాలంలో తెలుగుభాష స్వర్ణయుగాన్ని అనుభవించింది. అందుకు కారకుడు శ్రీనాథుడు.

భట్ట వామనుడు వేంగి చాళుక్యుల కాలం.

43. Ans: C
Pedakomati Vema Reddy was a poet himself. He authored several works and earned the title 'Sarvajna Chakravarthi'. He patronized many poets. Srinatha was his court poet and the head of the education

department (Vidyadhikari). The Sanskrit poet Vamanabhatta and Bana were also poets in his court. The Telugu language experienced a golden age during his reign, a feat largely attributed to Srinatha.
Bhatta Vamana belonged to the era of the Vengi Chalukyas.

44. Ans: A
పాకాల చెరువు – జగదల ముమ్మడి

లక్నవరం చెరువు – గణపతి దేవుడు

44. Ans: A
Pakala Tank – Jagadala Mummadi
Laknavaram Tank – Ganapati Deva

45. Ans : B
రాచవేమారెడ్డి క్రీ.శ.1420-1424: పెదకోమటి వేమారెడ్డి మరణం తరువాత అతని కుమారుడు రాచవేమారెడ్డి రాజ్యానికి వచ్చాడు. అతడు తన విలాసాలకు ప్రజలపై అనేక పన్నులు విధించాడు. అందులో ముఖ్యమైనది పురుటి సుంకం. సవరం ఎల్లయ్య అను బలిజ వ్యక్తి కొండవీటిలోని ముత్యాలమ్మ గుడి వద్ద రాచవేమారెడ్డిని కత్తితో పొడిచి చంపాడని కొండవీటి కైఫీయత్తు తెల్పుచున్నది. అతని మరణంతో కొండవీటిరెడ్డి రాజ్యం అంతరించింది

45. Ans: B

Rachavema Reddy (1420–1424 AD): After the death of Pedakomati Vema Reddy, his son Rachavema Reddy ascended the throne. He imposed numerous taxes on the people to fund his lavish lifestyle; a notable example was the Puruti Sunkam (childbirth tax). The Kondaveedu Kaifiyat states that a Balija man named Savaram Yellayya stabbed Rachavema Reddy to death near the Mutyalamma temple in Kondaveedu. His death marked the end of the Kondaveedu Reddy kingdom.

46. Ans: A
తిక్కన శైవ, వైష్ణవ మతద్వేషాలను అంతం చేయటానికి హరిహరనాధతత్వాన్ని కవిత్వరూపంలో వెల్లడించాడు.తన నిర్వచనోత్తర రామాయణం లో "విష్ణు రూపాయ నమ:శివాయ" అంటూ ప్రార్థించాడు.

46. Ans: A
To put an end to the sectarian animosity between Shaivism and Vaishnavism, Tikkana articulated the philosophy of 'Hariharanatha' through his poetry. In his work Nirvachanottara Ramayanam, he offered prayers with the invocation "Vishnu-rupaya Namah Shivaya" (Salutations to Shiva, who is in the form of Vishnu).

47. Ans: D
(1) వరిలో సిరాముఖ, హయన, పతంగ, కమలశాయి మొలకొలుకులు మొ||గు రకాలు ఉండేవి

(2) విదేశ వాణిజ్యంరెడ్డిరాజుల కాలంలో మోటుపల్లి ప్రధాన రేవుపట్టణం. అచటి నుండే విదేశి వ్యాపారం జరిగేది. శ్రీనాథుని హరవిలాసం జాప్న, సింహళం, సుమిత్ర, మలయ, ఇండోచైనా మొదలైన దేశాలతో వ్యాపారం జరిగిందని

తెల్పుచున్నది. విదేశాల నుండి చీని, చీనాంబరాలు, చందనం, కర్పూరం, నాగరు, హిమాంబు, పురము మొదలగు విలాస వస్తువులు దిగుమతి అయ్యేవని హరవిలాసం పేర్కొన్నది.

47. Ans: D

(1) Varieties of paddy during that period included Siramukha, Hayana, Patanga, Kamalasayi, and Molakolukulu.

(2) Foreign Trade: Motupalli was the principal seaport during the reign of the Reddy Kings; foreign trade was conducted from there. Srinatha's Haravilasam indicates that trade took place with countries such as Japan, Ceylon (Sri Lanka), Sumatra, Malaya, and Indochina. Haravilasam mentions the import of luxury goods from abroad, such as Chinese silk (Cheenambaram), sandalwood, camphor, Nagaru, Himambu, and Puramu.

48. Ans : C

48. Ans : C

49. Ans : D

ఆనాడు శైవమతాన్ని ప్రచారం చేయటానికి కొన్ని కుటుంబాలు పాటుపడ్డాయి. అట్టి వారిలో ఘోడెరాయవంశం ప్రముఖమైనది. వీరు రెడ్డిరాజులకు గురువులు కూడా, శైవంతో పాటు వైష్ణవమతం కూడా ప్రాచుర్యంలో ఉన్నది. శ్రీకాకుళం, అహోబిలం, సర్పవరం, సింహాచలం, శ్రీకూర్మం, తిరుపతి గొప్ప వైష్ణవక్షేత్రాలు. తిరుమల, కందారు భట్టారునల్లా, నల్లాన్ చక్రవర్తుల నంబి కుటుంబాలు వైష్ణవమతాన్ని ప్రచారం చేశాయి

49. Ans: D

During that period, certain families strove to propagate the Shaiva sect. Among them, the Ghoderaya lineage was prominent; they also served as preceptors to the Reddy Kings. Alongside Shaivism, the Vaishnava sect was also prevalent. Srikakulam, Ahobilam, Sarpavaram, Simhachalam, Srikurmam, and Tirupati were major Vaishnava pilgrimage centers. The Nambi families—specifically those of Tirumala, Kandaru Bhattarunalla, and Nallan Chakravartula—propagated the Vaishnava sect.

50. Ans:C

50. Ans: C

51. Ans:A

కందుకూరురెడ్డి రాజైన శివలింగారెడ్డి గిరీశ శివసూక్తమాల అనే కావ్యానికి తత్వప్రకాశిక అనే వ్యాఖ్యానం రాశాడు. అతనికి భరతమత పతంగ అనే బిరుదు ఉండేది. పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో వామనభట్టు వేమభూపాల చరిత్ర అనే వచన

గ్రంథం వ్రాశాడు. దీనికి వీరనారాయణ చరిత్ర అనే పేరు గూడా ఉన్నది. అతడు ఇంకా పద్యగద్యనాటక నిఘంటువులను రచించాడు

51.Ans: A

Sivalinga Reddy, a king of the Kandukuru Reddy dynasty, wrote a commentary titled Tattvaprakasika for the poetic work Girisa Sivasuktamala. He held the title 'Bharatamata Patanga'. Vamanabhattu, who was in the court of Pedakomati Vema Reddy, wrote a prose work titled Vemabhupala Charitra; this work is also known as Veeranarayana Charitra. He also authored works comprising poetry, prose, plays, and lexicons.

52. Ans: A

క్రీడాభిరామం– వినుకొండ వల్లభా మత్యుడు

52. Ans: A
Kreedabhiramam – Vinukonda Vallabharayudu

53. Ans: A
అగ్రహారాల దానం – నిస్సిప భూదాన పరశురామ బిరుదు

అనవేమ రెడ్డి తో వీర శిరో మండపాల నిర్మాణం/చంపుడుగుళ్ళ నిర్మాణం

కుమారగిరి రెడ్డి తో వసంతోత్సవాలు జరపబడుట,,,,రెడ్డి రాజుల కాలం లో గమనించదగ్గ అంశాలు

53. Ans: A
Donation of Agraharas – Associated with the title 'Nissipa Bhudana Parashurama'
Construction of Veera Shiro Mandapas / Champudugullu – Associated with Anavema Reddy
Celebration of Vasanthotsavams – Associated with Kumaragiri Reddy

54. Ans: D

54. Ans: D

55. Ans: D
శృంగార దండకం – తాళ్ళపాక పెద తిరుమలాచార్యుడు

సౌభరి చరిత్ర – ప్రోలుగంటి చెన్నమంత్రి

55. Ans: D
Sringara Dandakam – Tallapaka Peda Tirumalacharyudu
Saubhari Charitra – Proluganti Chennamantri

56. Ans:C

56. Ans: C

57. Ans:D
ఆంధ్ర దేశాన్ని పాలించిన రెడ్డి రాజుల కాలం లో అనేక మూడ నమ్మకాలు పాటించబడేవి. రణం గుడుపు,బృగు పాతం,చంపుడు గుళ్ళ నిర్మాణం,యుద్ధాలలో అనైతిక పద్దతులు అవలంభించుట వంటివి ఈ కాలం లో పాటించబడుట గమనించవచ్చును

57. Ans: D
Many superstitious beliefs were prevalent during the reign of the Reddy kings who ruled the Andhra region. Practices such as Ranam Gudupu (war rituals), Brugu Patam (ritual self-sacrifice), the construction of Champudu Gullu (memorial shrines for the deceased), and the adoption of unethical methods in warfare can be observed during this period.

58. Ans: D
వివరణ: గణపతిదేవుడు బానిస వంశంలోని కుతుబుద్దీన్ ఐబక్, ఇన్ టూట్ మిష్ , సుల్తానా రజియా, బాల్బన్లకు సమకాలికుడు, రుద్రమదేవి బాల్బన్ జలాలుద్దీన్ ఖిల్జీకి సమకాలికురాలు. ప్రతాపరుద్రుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ, ముబారక్ ఖిల్జీ, ఘియాజుద్దీన్ తుగ్లక్లకు సమకాలికుడు.

58. Ans: D
Explanation: Ganapatideva was a contemporary of Qutb-ud-din Aibak, Iltutmish, Sultana Razia, and Balban of the Slave Dynasty. Rudramadevi was a contemporary of Balban and Jalal-ud-din Khilji. Prataparudra was a contemporary of Ala-ud-din Khilji, Mubarak Khilji, and Ghiyas-ud-din Tughlaq.

59. Ans:B
ఎఱ్ఱాప్రగడ హరివంశం అనే మరొక గ్రంథాన్ని రచించి ప్రోలయవేమారెడ్డికి అంకితం చేశాడు.

59. Ans: B
Errapragada authored another work titled Harivamsam and dedicated it to Prolayavema Reddy.

60. Ans: A
అంబదేవుని తిరుగుబాటు: రుద్రమదేవి చివరి కాలంలో రాయలసీమ అంబదేవుడనే సామంతుడు తిరుగుబాటు చేసి స్వతంత్రం ప్రకటించాడు. అతడు దక్షిణాంధ్రలో చాలా రాజ్యాలు జయించాడని, అతని త్రిపురాంతక శాసనం ఘనంగా వర్ణిస్తున్నది. గణపతిదేవుడు రాయలసీమను జయించినప్పుడు అచటి పాలకునిగా నియమించిన గంగయ సాహిణి మేనల్లుడు అంబదేవుడు, గంగయ సాహిణికి ముగ్గురు మేనల్లుళ్లు ఉన్నారు. జన్నిగదేవుడు, మురారిదేవుడు, అంబదేవుడు. వీరు కాయస్థ కులస్తులు. మొదటి ఇద్దరు రుద్రమదేవిని విశ్వాసంతో కొలిచారు.

60. Ans: A

Ambadeva's Rebellion: Towards the end of Rudramadevi reign, a feudatory named Ambadeva, based in the Rayalaseema region, rebelled and declared independence. His Tripurantakam inscription vividly describes how he conquered numerous kingdoms in southern Andhra. Ambadeva was the nephew of Gangaya Sahini—the official appointed to govern the region after Ganapatideva conquered Rayalaseema. Gangaya Sahini had three nephews: Jannigadeva, Murarideva, and Ambadeva. They belonged to the Kayastha caste. The first two served Rudramadevi with loyalty.

61. Ans:A

అన వేమారెడ్డి ఉద్యోగి కడియం పోతినాయకుడు వెలమ రాజ్యంలోని ఓడపల్లిలో శాసనం వేయించాడు. ఈ శాసనం పద్మనాయకులపై అన వేమారెడ్డి సాధించిన విజయాన్ని ధృవపరచుచున్నది

చిక్కుళ్ళ శాసనం – విష్ణు కుండినీల శాసనం

మల్కాపురం శాసనం – కాకతీయుల కాలం నాటి శాసనం బయల్పడింది

61. Ans:A

Kadiyam Pothinayaka, an official under Ana Vema Reddy, had an inscription issued at Odapalli in the Velama kingdom. This inscription confirms the victory achieved by Ana Vema Reddy over the Padmanayakas.
Chikkulla Inscription – An inscription of the Vishnukundins
Malkapuram Inscription – An inscription dating back to the Kakatiya period

**62. Ans:**D
**Explanation:వేంగి చాళుక్యులు మరియు పల్లవుల ,మధ్యన** బోయకొట్టలు కొరకు సంఘర్షణ జరిగింది

62. Ans: D
Explanation: The conflict over Boyakottalu occurred between the Vengi Chalukyas and the Pallavas.

63.Ans : C
వివరణ: పంటలో ఆరవవంతు శిస్తుగా వసూలుచేసినట్లు ప్రోలయనాయకుని విలసశాసనం తెల్పుచున్నది

63. Ans: C
Explanation: The Vilasa inscription of Prolaya Nayaka states that one-sixth of the crop yield was collected as revenue.

64. Ans: B

చందుపట్ల శాసనంలో మల్లికార్జున నాయకుని కుమారుడు తన తండ్రికి, రుద్రమదేవికి శివలోక ప్రాప్తి కలగాలని దానం చేశాడని ఉన్నది. కనుక ఆమె అంబదేవునితో జరిగిన యుద్ధంలో మరణించిందని పరబ్రహ్మ శాస్త్రి ఊహించారు.

64. Ans: B
In the Chandupatla inscription, it is said that Mallikarjuna Nayaka's son donated it to his father and Rudramadevi to attain Shivaloka. So Parabrahma Shastri speculated that she died in the battle with Ambadeva.

65. Ans . C

Explanation : తెలుగులో తొలి సమగ్ర ప్రబంధంగా అల్లసాని పెద్దన రచించిన మనుచరితం ప్రసిద్ధిగాంచింది. మను చరితం కంటే ముందే, నన్నె చోడుడు రాసిన కుమార సంభవం లో తొలిసారిగా ప్రబంధ లక్షణాలు ప్రస్తావించబడ్డాయి.

65. Ans. C

Explanation: Manu Charitam written by Allasani Peddana is famous as the first comprehensive essay in Telugu. Predating Manu Charitam, Prabandha properties are mentioned for the first time in Kumara Sambhavam by Nanne Choda.

66. Ans : B

లెంకలు కాకతీయుల కాలంలో ప్రత్యేక రక్షణ దళంగా పనిచేసేవారు.

66. Ans: B

During the Kakatiya period, 'Lenkas' served as a special security force.

67. Ans . B

Explanation : వేంగీ చాళుక్యుల కాలంలో రాష్ట్ర పాలన నిర్వహిస్తున్న సామంత కుటుంబాలు అయిన నెల్లూరు, పొత్తపి, కొణిదెన లలో తెలుగు చోడులు ;

చందోలు, నాదెండ్ల (గిరి పచ్చిమ సీమ) లలో దుర్జయలు నతవాడి (విజయవాడ, నందిగామ, మధిర) ప్రాంతంలో త్యాగి వంశీయులు కోనసీమలో హైహాయలు పాలించారు. పేరుకు మాత్రం సామంతులుగా ఉన్నప్పటికీ, తమ ప్రాంతాలలో సర్వ స్వతంత్రులై వ్యవహరించేవారు.

67. Ans. B

Explanation: The Telugu Chodus in Nellore, Pottapi and Konidena were feudal families who were ruling the state during the Vengi Chalukya period;

The Durjayas in Chandolu and Nadendla (Giri Pachima Seema) and the Tyagi dynasty ruled in Konasema in Natavadi (Vijayawada, Nandigama, Madhira) region. Although they were vassals in name, they acted independently in their areas.

68. Ans: B

రేచర్ల రుద్రుడు గణపతిదేవుడు జయతుగి నిర్బంధంలో ఉన్నప్పుడు కాకతీయ రాజ్యాన్ని కాపాడి గణపతి దేవుని విడుదలకు ప్రయత్నించాడు. అందువలన అతనికి కాకతీయ రాజ్య భారదేయుడు, కాకతి రాజ్య సముద్ధరుడుగా బిరుదులు పొందాడు

68. Ans: B

Recharla Rudra. He protected the Kakatiya kingdom and worked towards the release of Ganapati Deva when the latter was held captive by Jaitugi. Consequently, he received the titles "Kakatiya Rajya Bharadeyudu" and "Kakati Rajya Samuddharudu."

69. Ans . A

Explanation : వెలనాడు ను పాలిస్తున్న రాజేంద్రుని చేతిలో ప్రోల-ll మరణించెను. వెలనాటి సామంతులైన కోట హైహది మండలికులకు "కాకతి ప్రోల నిర్ధహన" అను బిరుదు కలదు.

69. Ans. A

Explanation: Prola-II died at the hands of Rajendra who was ruling Velanadu. The councilors of Kota Haihadi, the vassals of Velana, had the title of " Kakati Prola Nirdhahana".

70. Ans : C

70. Ans: C

**71. సరైన సమాధానం: B. రఘునాథ నాయకుడు**

**వివరణ:**

చేమకూర వేంకటకవి తంజావూరు నాయకుల ఆస్థానానికి చెందిన ప్రముఖ తెలుగు కవి. ఆయన రచించిన **"విజయ విలాసం"** ప్రబంధాన్ని **తంజావూరు పాలకుడు రఘునాథ నాయకుడికి** అంకితం చేశారు. ఈ కావ్యం శృంగారరస ప్రధాన ప్రబంధాలలో ఒకటిగా తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం పొందింది.

71. Correct Answer: B. Raghunatha Nayaka

Explanation:

Chemakura Venkatakavi was a prominent Telugu poet in the court of the Thanjavur Nayakas. He dedicated his Prabandha (narrative poem), "Vijaya Vilasam," to the Thanjavur ruler Raghunatha Nayaka. This poetic work holds a distinguished place in Telugu literature as one of the notable Prabandhas centered on the theme of Shringara (romantic love).

72. Ans . D
సరైన సమాధానం: D) 1, 2, 3 సరైనవి
వివరణ:

1. బ్రిటిష్ అధికారి సి.పి. బ్రౌన్ వేమన పద్యాలను పరిరక్షించారు. సి.పి. బ్రౌన్ (C.P. Brown) తెలుగు భాషా సాహిత్యానికి విశేష సేవలందించారు.వేమన పద్యాలను సేకరించి, పరిష్కరించి, ముద్రింపజేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.

2. తెలుగు భాషలో లభించిన తొలి శాసనం – కలమళ్ళ శాసనం. కడప జిల్లాలోని కలమళ్ళ వద్ద లభించిన రేణాటి చోళుల ధనంజయుని శాసనం (క్రీ.శ. 575 ప్రాంతం) పూర్తిగా తెలుగులో లభించిన తొలి శాసనంగా ప్రసిద్ధి చెందింది.

3. పావులూరి మల్లన తెలుగులో 'గణిత సార సంగ్రహణ' రచించారు. పావులూరి మల్లన సంస్కృతంలోని గణితసార సంగ్రహం ఆధారంగా 'గణిత సార సంగ్రహణ' అనే గణిత గ్రంథాన్ని తెలుగులో రచించారు.
ఇది తెలుగు గణిత సాహిత్యంలో ప్రాచీనమైన గ్రంథాలలో ఒకటి.

కాబట్టి, మూడు వాక్యాలూ సరైనవే.

72. Ans: D
Correct Answer: D) 1, 2, and 3 are correct
Explanation:
1. The British official C.P. Brown preserved Vemana's poems. C.P. Brown rendered significant service to Telugu language and literature. He collected, edited, and published Vemana's poems, making them accessible to the public.
2. The first inscription found in the Telugu language is the Kalamalla inscription. The inscription of Dhananjaya of the Renati Cholas (575 A.D.), discovered at Kalamalla in Kadapa district, is renowned as the first inscription found entirely in Telugu.

3. Pavuluri Mallana authored 'Ganita Sara Sangrahanam' in Telugu. Pavuluri Mallana wrote the mathematical treatise 'Ganita Sara Sangrahanam' in Telugu, based on the Sanskrit work 'Ganita Sara Sangraha'.It is one of the ancient texts in Telugu mathematical literature.
Therefore, all three Statements are correct.

73. Ans:A
మార్కండేయ పురాణం ఆధారంగా అల్లసాని పెద్దన మనుచరితం రచించెను

73. Ans: A
Allasani Peddana authored Manucharitam based on the Markandeya Puranam.

74. సరైన సమాధానం: B

పాల్కురికి సోమనాథుడు రచించిన బసవ పురాణము తెలుగు సాహిత్యంలో ద్విపద కావ్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ గ్రంథం వీరశైవ మత ప్రవక్త బసవేశ్వరుని జీవిత చరిత్రను వివరిస్తుంది.
రంగనాథ రామాయణము – ద్విపదలో రచించబడిన తొలి సంపూర్ణ రామాయణం.

74. Correct Answer: B
Basava Puranam, authored by Palkuriki Somanatha, is renowned as a Dwipada epic in Telugu literature. This work narrates the life story of Basaveshwara, the prophet of the Veerashaiva sect.
Ranganatha Ramayanam – The first complete Ramayana composed in the Dwipada.

75. Ans: A
వివరణ: గణపతిదేవుని మరొక సేనాని మల్యాల చౌండ సేనాని దివిసీమపై దండెత్తి కొయ్యూరు, పాలకుడు పిన్నిచోడుని ఓడించి నందుకు గణపతిదేవుడు అతనికి దివిచూరకార అనే బిరుదు ఇచ్చాడు. చోడుని ఓడించి గణపతి పిన్నిచోడుని కుమార్తెలు నారాంబ, పేరాంబలను వివాహం చేసుకుని పిన్నచోడుని కుమారుడు జాయపసేనానిని తన గజసాహిణంగా నియమించాడు. జాయపసేనాని గొప్ప నాట్య కళా కోవిదుడు.అతడు నృత్య రత్నావళి, గీత రత్నావళి, వాయిద్య రత్నావళి అనే నాటక సంగీత నాట్య వాయిద్య శాస్త్రాలు రచించాడు. పేరిణి నృత్యాన్ని అభివృద్ధి చేశాడు. ఇవి ఆంధ్ర నాట్యకళకు మూల గ్రంథాలయ్యాయి. ఇతడు చేబ్రోలు శాసనం వేయించాడు.

75. Ans: A
Explanation: Ganapati Deva conferred the title 'Divi-Churakara' upon his commander, Malyala Chaunda Senani, for invading Divi Seema and defeating its ruler, Pinni Choda. After defeating Choda, Ganapati married Pinni Choda's daughters, Naramba and Peramba, and appointed Pinni Choda's son, Jayapa Senani, as his Gajasahini (Commander of the Elephant Corps). Jayapa Senani was a great expert in the art of dance. He authored treatises on drama, music, dance, and musical instruments, namely Nritya Ratnavali, Geeta Ratnavali, and Vaidya Ratnavali. He developed the Perini dance form. These works became foundational texts for the art of Andhra dance. He also issued the Chebrolu inscription.